## క్లుప్తంగా

### గిరిజనుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలు



**వనపర్తి రూరల్:** గిరిజనుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగడదాం హక్కులను కాపాడుకుందామని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్, కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా వారు గిరిజన జెండాను ఆవిష్కరించారు. అనంతరం యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కును తీర్మానించారన్నారు. కానీ పాలకవర్గాలు హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బాలునాయక్, సహాయ కార్యదర్శి సోమ్లనాయక్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఎల్వోసీ చెక్కు అందజేత

**పాన్‌గల్:** మండలంలోని బహదూర్‌గూడెం గ్రామానికి చెందిన మీనిగబాబుకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.9.69 లక్షల ఎల్‌వోసీని ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయనకు మెరుగైన వైద్యనిమిత్తం ఆర్థికసాయం అందించాలని బాధితకుటుంబ సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి ఎల్‌వోసీని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంత్రికి, కాంగ్రెస్ నాయకులకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### రెయిన్ జాకెట్‌లు పంపిణీ



**వనపర్తి రూరల్:** అఫ్రోజ్ యువసేన సభ్యుల అధ్వర్యంలో ఆదివారం పెబ్బేరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్రోజ్ మున్సిపల్ కార్మికులకు రేయిన్‌కోర్టులు పంపిణీ చేశారు. వర్షాకాలం కావడంతో తడుస్తూ పారి శుధ్య పనులకు వెళ్తుంటారు, కనుక వారికి రేయిన్‌కోర్టులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు ఖాజ, ఎంఐఎం నాయకులు జాకీర్, జయరాజు, మస్తాన్, సలాం, అమేర్, అంజి, మదు, అయూబ్, బక్కన్న, రాజు, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం



**వీపనగండ్ల:** సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించి అర్హులైనవారు వాటిని అందుకునేలా చూడాలని కొల్లాపూర్ నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం కల్వరాల్ల గ్రామంలో గ్రామయూత్ కాంగ్రెస్ కమిటీని జిల్లా పర్యాటక శాఖ అధికారి నర్సింహతో కలిసి ఏకగ్రీవంగా ప్రకటించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా అరవింద్‌యాదవ్, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, మహేష్‌నాయుడు, ప్రధాన కార్యదర్శిగా బండారి నాగరాజు, కార్యదర్శులుగా మండ్ల సందీప్, ఉదయ్‌చంద్ర, సోషల్‌మీడియా కన్వీనర్‌గా పవనాచార్యులను ప్రకటించారు.

### ప్రొసీడింగ్‌ల పంపిణీ



**వీపనగండ్ల:** మండలంలోని కల్వరాల్ల గ్రామంలో ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి 153 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక రేషన్‌కార్డును కూడా అందజెయ్యలేదన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలకిష్టయ్య, కర్రెన్న, బాల వెంకటయ్య, చింతదయాకర్, తిరుపతయ్య, రాముడు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# వానాకాలం.. జర భద్రం



పొలాల్లో నాగుపామును పట్టుకున్న స్నేక్‌క్యాచర్ కృష్ణసాగర్ (ఫైల్)



పొలాల్లో నాగుపాము

- పొలాల్లో పొంచి ఉన్న ప్రమాదాలు
- పాముకాటు నుంచి తక్షణ చికిత్స అవసరం
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన

**కొత్తకోట రూరల్:** వర్షాకాలం వచ్చిందంటే పాముల బెడద పెరుగుతుంది. పొలాల గట్లపై, పొదల్లో, పుట్టల్లో నివసించే పాములు వర్షపు నీరు చేరడంతో బయటకు వస్తుంటాయి. ముఖ్యంగా అటవీ సరిహద్దు గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఈ ప్రమాదం ఎక్కువగా కనిపిస్తోంది. రైతులు, కూలీలు సాధారణ ప్రజలు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా పాముకాటుకు గురయ్యే ప్రమాదం ఉంది. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని సాధారణ జాగ్రత్తలతో ఈ ప్రమాదాలను అధిగమించవచ్చని సూచిస్తున్నారు.

**వర్షాకాలంలో పాములు సంచారం..**

జూన్ చివరి వారం నుంచి సెప్టెంబర్ వరకు పాములు, ఇతర విష కీటకాల బెడద అధికంగా ఉంటుంది. వర్షపునీరు పుట్టలు, పొదల్లోకి చేరడం వల్ల అవి తమ ఆవాసాలను కోల్పోయి బయటకొస్తాయి. ఆహారం కోసం ముఖ్యంగా ఎలుకలు, కప్పల వంటి వాటిని వేటాడేందుకు అవి పొలాల్లోకి, నివాస ప్రాంతాల చుట్టూ సంచరిస్తాయి. పగలైనా, రాత్రి అయినా పొలాల గట్లపై కలుపుమొక్కల మధ్య నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

**పాముకాటు లక్షణాలు, ప్రథమ చికిత్స**

పాముకాటు వేసినప్పుడు శరీరంపై రెండు లేదా నాలుగు కామ (,) ఆకారపు గుర్తులు స్పష్టంగా కనిపిస్తాయి. విషపూరిత పాము కాటేస్తే అరగంటలోపు విషం శరీరమంతా పాకి నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. కళ్లు మూతలు పడటం, చేతులు, కాళ్లకు తాత్కాలికంగా పక్షవాతం రావడం, మాట అడ్డుపడటం, నాలుక రుచిని కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**నాటువైద్యం ప్రమాదకరం !**

పాముకాటుకు గురైనప్పుడు నాటు మందులు వాడుతుంటారు. ఇది మరింత ప్రమాదకరమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. పసర్లు, వైర్లు, మంత్రాలు వంటివి చేసి కాలయాపన చేయడం వల్ల పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉంది. పాముకాటు వేసిన వెంటనే స్థానికంగా ఉండే పల్లె దవఖానకు తీసుకెళ్తే వారు ప్రథమచికిత్స చేసి పీహెచ్‌సీకి లేదా పెద్దాస్పత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తారు.

**ప్రథమ చికిత్స ఇలా చేయండి..**

- కాటు వేసిన భాగాన్ని కదపవద్దు, కదలకుండా ఉంటే విషం వేగంగా వ్యాపించకుండా నివారించవొచ్చు.
- కాటు వేసిన భాగానికి కొద్దిగా పైన గుడ్డ (బట్ట)తో గట్టిగా కట్టాలి. ఇది విషయం శరీరంలోకి వ్యాపించకుండా అడ్డుకుంటుంది. పది నిమిషాలకు ఒకసారి కట్టును విప్పి మళ్లీ కడుతూ ఉండాలి.
- సాధ్యమైనంత త్వరగా సమీపంలోని ఆస్పత్రికి వెళ్లాలి. విషానికి యాంటీవీనమ్ (ఏఎస్‌వీ) మందు మాత్రమే ప్రాణాపాయం నుంచి రక్షిస్తుంది.

**రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

- రాత్రి వేళల్లో పొలాల వద్దకు లేదా బయటకు వెళ్లేటప్పుడు శబ్దం చేస్తూ టార్చ్‌లైట్ తప్పకుండా వెంట తీసుకెళ్లాలి.
- ఇంటిచుట్టూ పొలాల వద్ద పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలి. ఇవి పాములకు ఆశ్రయం కల్పిస్తాయి.
- పొలాల్లో పనిచేసేటప్పుడు లేదా పాములు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తిరిగేటప్పుడు మందపాటి కాలు పూర్తిగా కప్పబడే చెప్పులు ధరించాలి.
- వర్షాకాలంలో తలుపులు, కిటికీల గుండా పాములు ఇంట్లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఆందోళన వద్దు.. అప్రమత్తత ముఖ్యం**



పాముకాటు వేస్తే ఆందోళన చెందాల్సిన పనిలేదు. అప్రమత్తంగా ఉండి సకాలంలో ఆస్పత్రికి వెళ్తే ప్రాణాలను కాపాడుకోవచ్చు. పాముకాటుకు గురైన వ్యక్తి శరీరంలో మార్పులు రాకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వీలైనంత త్వరగా ఆస్పత్రికి తీసుకెళ్లాలి. యాంటీవీనమ్ మందు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంటుంది.

– డాక్టర్ శ్రీనివాసులు, ప్రభుత్వ వైద్యుడు

## రానున్న రోజుల్లో బీజేపీ ప్రభంజనం తప్పదు



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్

**చిన్నంబావి:** రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభంజనం తప్పదని పార్టీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో వ్యతిరేకతను మూటగట్టుకకుందని సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రభివృద్ధి అదోగతిలో ఉందన్నారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ పార్టీలో కుటుంబ కలహాలతో పార్టీ చిన్నాభిన్నం అవుతుందని రాబోయేది కమలం ప్రభుత్వమేనన్నారు. రోజురోజుకు పార్టీ బలపడుతుందనడానికి ఉదాహరణే అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీలో చేరడమన్నారు. కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి అభివృద్ధి నిరోధకులుగా మారారని నియోజకవర్గంలో కాని చిన్నంబావిలో కానీ ఒక్కటంటే ఒక్కటి కూడా అభివృద్ధి పనులను ప్రారంభించలేదంటే పాలన ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికలకు వెళ్లలేక రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇంచార్జి మల్లిఖార్జున్ గోపినాయుడు, చెన్నయ్య, హరికాంత్, సాయి ప్రణీత్ గౌడ్, పురేందర్‌గౌడ్, కొప్పునూరు జానీ పాల్గొన్నారు.

## శాకాహారంతో అనేక లాభాలు



ధ్యానంతో కలిగే లాభాలను వివరిస్తున్న పిరమిడ్ సభ్యులు

**వనపర్తి టౌన్:** శాఖాహారంతో ఎన్నో లాభాలున్నాయని, మాంసాహారం వదిలేసి శాఖాహారిగా ప్రతిఒక్కరూ మారాలని ధ్యానులు వెంకటేశ్వర్లు, శైలజ, జైపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పిరమిడ్ సొసైటీ పట్టణ ప్రెసిడెంట్ ఓమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని టీచర్స్‌కాలనీలో శాఖాహారంపై ర్యాలీగా నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశం వేదభూమి అని, వేదాల్లో, ఉపనిషత్తులలో, భగవద్గీతలో మాంసాహారం పాపాహారమని ఎన్నో సందర్భాల్లో చెప్పారని గుర్తు చేశారు. మాంసాహారం జీర్ణం కావడానికి 72 గంటలు పడుతుందని, శాఖాహారమైతే 4 గంటల్లో జీర్ణం అవుతుందని, ప్రతిఒక్కరూ ధ్యానం చేయడం అలవాటు చేసుకొని ఆనందంగా, ఆరోగ్యంతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సొసైటీ సభ్యులు తిరుపతయ్య, ఉపేందర్ రెడ్డి, కమలమ్మ, బిందు, శివమ్మ పాల్గొన్నారు.

## అలంకారప్రాయం.. అంగన్‌వాడీ కేంద్రం



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న భవనం

**వనపర్తి రూరల్:** మండలంలోని రాజపేట గ్రామ పంచాయతీ పరిధిలోని పాపిగానితండాలోని అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేసుకొని నిరుపయోగంగా మారింది. గ్రామంలో పాఠశాల పక్కన చిన్నగదిలో కేంద్రం నడుస్తుంది. ఒకే రూంలో చిన్నారులు, బాలింత లు, గర్భిణులు, వంట పాఠశాల నడుస్తుండంతో ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. జిల్లా అధికారులు స్పందించి నూతన భవనం ప్రారంభించి అంగన్‌వాడీ కేంద్రానికి తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చినుకు పడితే చిత్తడే..



6వ వార్డులో బురదమయంగా మారిన అంతర్గత రోడ్లు

**కొత్తకోట రూరల్:** పట్టణలోంలోని ఆరో వార్డులోని దండుగడ్డ కాలనీలో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది. ఈ ప్రాంతంలో ని అంతర్గత రోడ్లు ఇంకా మట్టి రోడ్లుగానే ఉండటంతో, తేలికపాటి వర్షం పడి నా చిత్తడిమయమై, నడవ లేని పరిస్థితి నెలకొన్నది. దీంతో కాలనీవాసులు ప్ర తిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా నివాస గృహాల మధ్యన ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు ఉండటంతో విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బయటకు నడుచుకుంటూ వెళ్లాలంటే ఇబ్బందులు పడుతూ వెళ్లాల్సి వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. పంచాయతీగా ఉన్నప్పటి సమస్యలే ఇప్పటికీ కొనసాగుతుండడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోంది. గత 5ఏళ్లుగా మున్సిపాలిటీ పా లకవర్గం ఉన్నప్పటికీ, రోడ్ల సమస్య పరిష్కారం కా నందుకు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పా లకవర్గం ఈ అంశంపై శ్రద్ధ చూపలేదని వారు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు కా లనీలో పర్యటించి రోడ్ల దుస్థితిని గమనించి, వెంట నే సీసీరోడ్లు వేయడంతో పాటు నివాసగృహాల మ ధ్యన పెరిగిన చెట్లను, పిచ్చిమొక్కలను, ముళ్లపొదలను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## 'రైతుబీమా'కు దరఖాస్తుల ఆహ్వానం

**వీపనగండ్ల:** కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలను తీసుకున్న రైతులు రైతుబీమా పథకం కోసం ఈ నెల 13వ తేదీ వరకు దరఖాస్తులను అందజేయాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జూన్ నెల 5వ తేదీ వరకు కొత్త పట్టాదారు పాసుపుస్తకం పొంది రైతుబీమాకు దరఖాస్తు చేసుకొని వారు బీమా పథకాని అర్హులన్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకంతోపాటు రైతు, నామిని ఆధార్‌కార్డులు కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. ఆగస్టు 14–1966 నుంచి 2007 ఆగస్టు 14 తేదీ మధ్య జన్మించిన రైతులకే ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు.

## తూములకు లాకులు ఏర్పాటు చేస్తాం



తూంలను పరిశీలిస్తున్న ఏఈ ఆంజనేయులు

**అమరచింత:** పట్టణ శివారులోని నాగులకుంట, ఆనాయికుంట తూంలకు వెంటనే లాకులు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ ఆంజనేయులు అన్నారు. ఆదివారం అనాయికుంట, నాగుల కుంటలను సందర్శించి తూంల నుంచి నీరు వృథా వుతున్న తీరును పరిశీలించారు. ఈ మేరకు అక్కడి రైతులతో మాట్లాడారు. కుంటలలో నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రైతులు కోరారు. ప్రస్తుతం లాక్‌లను ఏర్పాటు చేయ్యడానికి బడ్జెట్ లేదని చెప్పడంతో రైతులు తామే విరాళాలు సేకరించి ఇస్తామని బదులిచ్చారు. దీంతో త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## ఎట్టకేలకు సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ పనుల కోసం బీటీని పొక్లెయిన్‌తో తొలగిస్తున్న సిబ్బంది

**అమరచింత:** మస్తీపురం గ్రామంలో ప్రధాన రహదారి పనులు త్వరిగతిగా పూర్తి చేయకపోవడంతో అతుకుల, గతుకుల రహదారితో ఇబ్బందిపడ్డ గ్రామస్థులు ప్రస్తుతం రహదారి పనుల్లో కదలిక రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మస్తీపురం ఎక్స్‌రోడ్ నుంచి కిష్టంపల్లి గ్రామం వరకు బీటీ రహదారి విస్తరణ కోసం గత నాలుగేళ్ల కిందట 7 కిలోమీటర్ల రోడ్డుకు రూ.3.50 కోట్లతో ప్రభుత్వం మంజూరు చేసింది. బీటీ రోడ్డు పనులను పూర్తిచేసిన అధికారులు మస్తీపురం గ్రామం మీదుగా ఉన్న రహదారిని పూర్తి చేయలేకపోయారు. సుమారు 600 మీటర్ల రహదారిని సీసీగా మార్చేందుకు రూ.కోటి మంజూరు చేసిన పనుల్లో కదిలిక లేకపోవడంతో గ్రామస్థుల్లో తీవ్ర అసహనం నెలకొంది. వీటితో పాటు జూరాల ప్రాజెక్టుకు వెళ్తున్న పర్యాటకులతో పాటు వాహనాల్లో ప్రయాణికులు సైతం అతుకుల రోడ్డుపై ప్రయాణం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత ఆరు నెలల కిందట మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే హోదాలో సీసీ పనులను ప్రారంభించిన పనులు మాత్రం మరుగునపడ్డాయి. రహదారి లేక జనం పడుతున్న ఇబ్బందులపై 'సాక్షి' దినపత్రికలో వచ్చిన పలు కథనాలకు పీఆర్ అధికారులు స్పందించారు. గత పది రోజుల కిందట గ్రామస్థులతో గ్రామ సభ నిర్వహించి రహదారి పనులకు అంకురార్పణ చేశారు. మొత్తం 24 ఫీట్ల రహదారికి గాను 18 ఫీట్ల సీసీ రహదారి వేస్తూ, 200 మీటర్ల డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరడంతో సదరూ కాంట్రాక్టరు పనులు చేపట్టేందుకు ముందుకొచ్చారు. దీంతో గతవారం రోజుల నుంచి రహదారి పనులు మొదలయ్యాయి. నెలరోజుల వ్యవధిలో సీసీ రహదారి పనులు పూర్తి చేస్తామని పీఆర్ ఏఈ తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న చిన్నారెడ్డి

**వనపర్తి రూరల్:** మండలంలోని పలువురికి సీఎం సహాయనిధి చెక్కులు కాంగ్రెస్ నాయకులకు పంపి ణీ చేశారు. శ్రీ రంగాపురం మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన మన్యం రూ.20వేలు, ము దావత్ జయమ్మకు రూ.20,500, గౌనికాడి కార్తిక రూ.15వేలు, రాజమోనిలక్ష్మికి రూ.12వేలు సీఎం సహాయనిధి మంజూరయ్యాయి. ఆదివారం వనపర్తిలోని కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కా ర్యదర్శి యాదయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు రాములుయాదవ్, యోగానందరెడ్డి పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత



స్నేహితుడి కుటుంబానికి నగదు అందజేస్తున్న మిత్రులు , పోలీసు సిబ్బంది

**పాన్‌గల్:** మండలంలోని రేమద్దుల గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శివకుమార్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. 2009 బ్యాచ్ పోలీసులు, తోటిసిబ్బంది, మిత్రులు ఆదివారం పోగుచేసిన రూ.3.26 లక్షలు శివకుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం వారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 'స్థానికం'లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



పాన్‌గల్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు



వనపర్తిలో మాట్లాడుతున్న ఆంజనేయులు

**పాన్‌గల్:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని సీపీఎం మండల నాయకులు భీమయ్య, రాము డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లకు పార్లమెంటులో చట్టం తీసుకరావాలని, 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. రిజర్వేషన్లను మైనార్టీలు పొందకూడదని అక్రమపద్ధతిలో బీజేపీ నాటకం ఆడుతుందన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కాదన్న విషయాన్ని మండల్ కమిషన్ చెప్పిందనే విషయాన్ని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో దేవేందర్, జంబులయ్య, శేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**వనపర్తి రూరల్:** పార్లమెంట్‌లో చట్టం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. ఆదివారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జబ్బార్ పాల్గొని మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని కలిసి వచ్చే శక్తులు అన్నింటిని కలుపుకొని ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి పెంచేలా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల ఆంజనేయులు పాల్గొన్నారు.





అమరచింతలో..

**అమరచింత :** రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేయాలంటూ ఆదివారం మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బీసీలకు సంబంధించిన రిజర్వేషన్లు మైనార్టీలు పొందకూడదని అక్రమ పద్ధతుల్లో బీజేపీ నాటకం ఆడుతున్నదన్నారు. ముస్లీంలలో దూదేకుల తదితర అట్టడుగు తరగతుల వారున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జీఎస్.గోపి, వెంకటేష్, రమేష్ ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బీజేపీ మహాసంపర్క్ అభియాన్



బీజేపీ మహాసంపర్క్ అభియాన్‌లో నాయకులు

**కొత్తకోట రూరల్:** మండలంలోని రామనంతపురం గ్రామంలో ఆదివారం బీజేపీ మహాసంపర్క్ అభియాన్ నిర్వహించినట్టు బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహ తెలిపారు. ఇంటింటికీ బూత్ అధ్యక్షులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఎం నరేంద్రమోదీ 11ఏళ్ల పాలనపై వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు శ్రీనివాసులు, బూత్ అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.